నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 17, అక్టోబర్ 2023 పేజీలు: 04

## ఆస్ట్రేలియాకు గుడ్‌బై..
# పాలిటిక్స్‌కు హాయ్ హాయ్..



ఆస్ట్రేలియాలో మంచి వ్యాపారం... హైదరాబాదులో బిల్డర్‌గా ఎప్పుడు బిజీ బిజీగా ఉండే జీవితం... 25 ఏళ్ల సుదీర్ఘ జీవితంలో ఎన్నో సహాయాలు, ఎన్నో దానాలు. రెడ్డి కులానికి అతను ఒక యువ నాయకుడు..
ఇంతకు ఎవరు అతను..? అతనే పాకనాటి సునీల్ రెడ్డి. ఇతను ఉమ్మడి వరంగల్ జిల్లా నుండి విడిపోయిన మహబూబాబాద్ జిల్లా ప్రాంతానికి చెందిన రెడ్డి కులస్తుడు. పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామానికి చెందిన పాకనాటి సోమ నరసింహారెడ్డి భారతిల ముద్దుల కుమారుడు.తెలంగాణలోని పల్లెటూరు ప్రాంతానికి చెందిన గ్రామంలో తన తండ్రి అయినటువంటి పాకనాటి సోమనరసింహారెడ్డి కరెంటు సంస్థలో ఎనలేని సేవలు అందించాడు. ఆ సంస్థలో ఎంతో ఎత్తున ఎదిగాడు అలాగే ఎదగడంతోపాటు తన సొంత గ్రామానికి కొట్లాడి, పోరాటం చేసి విద్యుత్ సబ్‌స్టేషన్ ఏర్పాటు చేయించాడు ఈ సోమ నరసింహారెడ్డి. తండ్రి బాటలో తనయుడు పాకనాటి సునీల్ రెడ్డి నడవాలని కున్నాడు. ఇగ ఎలా అయినా మంచి చదువులు చదవాలనుకున్నాడు, నా చదువు పేద ప్రజలకు వరం అవ్వాలనుకున్నాడు. అతని చదువు ఎక్కడో, ఏం చదివాడో తెలుసుకుందాం...

2

## జయ జయహో..
# బాలరాజ్

- అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి విజయకేతనం
- నియోజకవర్గం నుంచి భారీగా తరలిన గులాబీ నేతలు, కార్యకర్తలు..
- వంగూరు నుండి అచ్చంపేట వరకు వేలాదిగా బైకులతో ర్యాలీ
- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు వెంటే మేముంటాం..

ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారగొండ వెంకటేష్ అక్టోబర్ 16:

అచ్చంపేట గడ్డపై ముచ్చటగా మూడోసారి గెలవబోతున్నారని, జయహో, జయ జయహో గువ్వల బాలరాజు అంటూ వందలాది బైకులపై బిఆర్ఎస్ అగ్ర నేతలు, ముఖ్య కార్యకర్తలు,

మిగతా 2లో..








## కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి
# భారీ చేరికలు

వివరాలు 02లో..

## ఆరు స్కీములతో
# అధికారంలోకి..

- కాంగ్రెస్ స్కీములను కాపీ కొట్టిన బీఆర్ఎస్
- పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి
- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి

3



# జయ జయహో బాలరాజ్



(మొదటి పేజీ తరువాయి..)

యువకులు, నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. బిఆర్ఎస్ పార్టీ నుండి సీఎం చేతుల మీదుగా బీఫామ్ తీసుకొని మొట్టమొదటిసారిగా అచ్చంపేటకు వస్తున్న ఎమ్మెల్యే గువ్వల బాలరాజుకు నియోజకవర్గం ప్రజలు పూలమాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే సతీమణి గువ్వల అమల ర్యాలీలో పాల్గొన్నారు. వంగూరు మండలం కేంద్రం నుండి శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఎమ్మెల్యే గువ్వల బాలరాజు బిఆర్ఎస్ కుటుంబంతో బైక్ ర్యాలీలో పాల్గొని అచ్చంపేటకు వచ్చారు. నియోజకవర్గంలోని అమ్రాబాద్, పదర, లింగాల, బల్మూరు, ఉప్పునుంతల, చారగొండ, వంగూరు, అచ్చంపేట మండలాల నుండి బి ఆర్ ఎస్ పార్టీ నేతలు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు గజమాలతో ఘన స్వాగతం పలికారు. అచ్చంపేటకు బైక్ ర్యాలీగా వచ్చిన ఎమ్మెల్యే పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా కూడలిలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ...... అచ్చంపేట గడ్డపై గులాబీ జెండా ముచ్చటగా మూడుసార్లు ఎగరడం ఖాయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. దేశంలో ఏ ప్రభుత్వాలు ఇవ్వలేని సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు ఏదో రకంగా పథకాలు అందుతున్నాయని ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 24 గంటల కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కెసిఆర్ కిట్టు, దళిత బంధు రైతు బీమాలతో పాటు మరెన్నో పథకాలు ప్రజలకు చేరుతున్నాయి అన్నారు. గత 60 సంవత్సరాల నుండి తెలంగాణను ఎడారిగా మార్చిన ఘనత కాంగ్రెస్, బిజెపి వాళ్ళది కాదని ప్రశ్నించారు. రైతుల కష్టాలు, కన్నీళ్లు ఎరిగిన, ముందు చూపున్న నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. ఇచ్చిన మాట తప్పకుండా కృష్ణమ్మ నీటితో అచ్చంపేట రైతుల పాదాలు కడుగుతానన్నారు. మీరే ఆలోచించుకోండి ప్రత్యేక తెలంగాణ సాధించుకున్న తర్వాత రాష్ట్రం, మన నియోజకవర్గ ఏ విధంగా అభివృద్ధి చెందిందో గుర్తు చేసుకోవాలన్నారు. గ్రామ గ్రామంలో సిసి రోడ్డు, డ్రైనేజీలు, పచ్చదనం పరిశుభ్రత మరియు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అన్నారు. ముందుచూపున నాయకున్ని ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ తో గెలిపించుకుని, మన నియోజకవర్గ నుండి హ్యాట్రిక్ విజయం కానుకగా ఇద్దామన్నారు. మీ అమూల్యమైన ఓటును ఒకటికి రెండుసార్లు ఆలోచించుకొని ఓటు వేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ద్వారానే అన్ని సాధ్యం అవుతావన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మున్సిపల్ చైర్మన్ రెడ్ల నరసింహా గౌడ్, రైతు సమన్వయ కమిటీ జిల్లా అధ్యక్షుడు పోకల మనోహర్, రాజేశ్వర్ రెడ్డి, పేర్ముల చెన్నకేశవులతో వివిధ మండలాల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గం ప్రజలు, తండోపతండాలుగా హాజరయ్యారు.






# ఆస్ట్రేలియాకు గుడ్‌బాయ్, పాలిటిక్స్‌కు హాయ్ హాయ్..

(మొదటి పేజీ తరువాయి..)

## సునీల్ రెడ్డి విద్యాభ్యాసం..



1976వ సంవత్సరంలో జూన్ నెల 12న హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో తల్లి భారతి కడుపున జన్మించాడు. అప్పుడే ఒక ఆకాశంలో మెరుపు మెరిసింది. తండ్రి సోమనరసింహారెడ్డి కళ్ళల్లో ఆనందం చెప్పలేనటువంటిది. అంతంతయ్యి ఇంత అయినట్టు సునీల్ రెడ్డి పాఠశాలకు వెళ్లే బాలుడు అయ్యాడు. హనుమకొండలోని సెయింట్ పాల్స్ పాఠశాలలో చదువు మొదలు పెట్టగా 1991 సంవత్సరంలో తన పదో తరగతి పూర్తి చేశాడు. హనుమకొండలో చదువుతున్నప్పుడు పాఠశాలలో మంచి చురకైన విద్యార్థిగా పేరు తెచ్చుకున్నాడు, ఆ హనుమకొండలోని సెయింట్ పాల్స్ సెకండరీ పాఠశాలలో సెకండరీ చదువు పూర్తి చేసిన సునీల్ రెడ్డి, పైచదువుల కోసం హైదరాబాదుకు వెళ్లాడు. మళ్లీ అక్కడ హైదరాబాదు నగరంలోని సెయింట్ మేరీ కళాశాలలో జూనియర్ చదువును చకచక అయిపోగొట్టాడు. సెయింట్ మేరీ జూనియర్ కళాశాలలో హైదరాబాదు నగరంలో చదివిన జూనియర్ చదువు 1993 సంవత్సరంలో అయిపోగానే వెంటనే ఎలాగైనా మంచి యూనివర్సిటీలో ఇంజనీరింగ్ చదువు చదవాలనుకున్నాడు. కర్ణాటక ధార్వాడ్ యూనివర్సిటీలో 1997 సంవత్సరంలో ఇంజనీరింగ్ విజయవంతంగా చదివి మంచి మార్కులు సంపాదించాడు అందులో. చదువు మీద ఎంతో శ్రద్ధ ఉన్న సునీల్ రెడ్డి ఆ తర్వాత ఇంకా ఇంకా చదవాలనుకున్నాడు. ఏదైనా మంచి యూనివర్సిటీలో మాస్టర్స్ చేయాలనుకున్నాడు సునీల్ రెడ్డి. కొంచెం కూడా ఆలస్యం చేయకుండా బాండ్ యూనివర్సిటీలో మాస్టర్ చదివాడు, చదువు మీదనే శ్రద్ధ పెట్టి మంచి లక్ష్యంతో ఎంతో కష్టపడుతూ ఇష్టంగా చదువుకున్నాడు. ఈ సునీల్ రెడ్డి 2000 సంవత్సరంలో మాస్టర్స్ పూర్తి చేసి మంచి పేరుతో పట్టా సంపాదించాడు. మాస్టర్స్ పూర్తిచేసిన సునీల్ రెడ్డి అతని మనసులో ఒక ఆలోచన తట్టింది అది ఆస్ట్రేలియా దేశానికి వెళ్లి, అక్కడ మంచి బిజినెస్ మొదలు పెట్టాలనుకున్నాడు. అప్పటికే మంచి చదువులు చదివిన సునీల్ రెడ్డి చదువు అనంతరం ఆస్ట్రేలియా దేశానికి చేరుకున్నాడు. ఎంతో తెలివైన సునీల్ రెడ్డి ఆస్ట్రేలియాలో మంచి బిజినెస్ మొదలు పెట్టాడు. అప్పటినుండి ఇప్పటివరకు 25 సంవత్సరాల అనుభవంతో ఆస్ట్రేలియాలో మంచి వ్యాపారస్తుడు అయ్యాడు, అదే క్రమంలో తన భార్య దీపతో పెళ్లి కూడా చేసుకున్నాడు వీళ్ళిద్దరి దాంపత్యంలో ఇద్దరు అమ్మాయిలకు జన్మనిచ్చారు.

ఆస్ట్రేలియాలో ఎంతో సంతోషంగా ఆహ్లాదకరమైన జీవితం అనుభవిస్తూ మంచిగా తన భార్య పిల్లలతో గడుపుతూ తన వ్యాపారాన్ని మూడు పూలు ఆరుకాయలుగా కొనసాగుతున్నప్పటికీ తన సొంత గ్రామానికి ఆస్ట్రేలియా వెళ్లిన తర్వాత కొన్ని కొన్ని సందర్భాలలో అప్పుడప్పుడు వచ్చి వెళ్లేవాడు. తన గ్రామానికి అప్పుడప్పుడు వచ్చిన సునీల్ రెడ్డి గ్రామ ప్రజలకు పేదలకు ఉపయోగపడేవాడట, తన ఇళ్లలో పాలేరు పనిగా చేస్తున్న వాళ్లను, అలా చూడకుండా తన ఇంటి మనిషిగా చూసుకునేవాడట. బహుశా ఇక్కడి నుండే పుట్టిందేమో ప్రజలకు సేవ చేయాలనే గుణం. ఆస్ట్రేలియా నుండి చిన్న వంగరకు వచ్చినప్పుడు గ్రామ ప్రజలకు పండగే పండగ ఆయన ఉన్నన్ని రోజులు. పేద కుటుంబాలలో చదువుకుంటున్న చిన్నపిల్లలకు వాళ్లు కూడా బాగా చదువుకోవాలనే తపనతో మంచి ఆలోచనతో తన సొంత ఖర్చులతో వాళ్ల పిల్లలను చదివించాట. దానివల్ల పేద కుటుంబాల నుండి చదువుకునే పిల్లలు ఎంతో సంతోషపడేవారట గ్రామంలోని గౌడ కులస్తుల కోరిక మేరకు గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరుని ఆలయం కూడా తన సొంత ఖర్చులతో నిర్మించాలనుకున్నాడట, ఇలాచెప్పుకుంటూ పోతే ఒకటి కాదు రెండు కాదు ఊరికి ఏదో రకంగా ఎప్పుడు సహాయం చేస్తూనే ఉండేవాడట ఆస్ట్రేలియా నుంచి వచ్చినప్పుడల్లా. ఆ గ్రామంలోని అతి ప్రాచీన కాలం నాటి కాకతీయుల సమయం నాటి శివాలయము ఉండేదట ఇప్పుడు సునీల్ రెడ్డి మనసులో పడింది ఆ ఆలయం. ఎలాగైనా ప్రాచీన కాలం నాటి శివాలయాన్ని మళ్లీ పునః ప్రారంభం చేయాలని తన ఆలోచనలో మెలుగుతుందని తెలుస్తుంది. ఆస్ట్రేలియాలో మంచి వ్యాపారం, అప్పుడప్పుడు సొంత గ్రామానికి వచ్చి వెళ్లడం, తన కుటుంబంతో సంతోషకరమైన జీవితాన్ని గడపడం, సునీల్ రెడ్డి జీవితం అది.అయితే అసలు కథ ఇప్పుడు మొదలైంది! ఆస్ట్రేలియాలో ఉన్న సునీల్ రెడ్డికి ఒక్కసారిగా తన సొంత ఊరు గుర్తుకు వచ్చింది తన చిన్నతనం నుండి చూసిన ఊరు,తన చుట్టూ పరిసరాలు, అక్కడి ప్రజలు వ్యవసాయ భూములు మదిలో పడ్డాయి. ఎన్ని ఊర్లు తిరిగినా ,ఎక్కడ బ్రతికిన సొంత ఊరుకు రావాల్సిందే అంటారు. ఆస్ట్రేలియాలో ఎంత సంపాదించినా వ్యాపారాలతో బిజీ బిజీగా ప్రతి క్షణం ఉన్న, సొంత ఊరును కన్నతల్లిని మరువలేే అన్నట్టు, చిన్న వంగరలోనే ఇక నా జీవితం అనుకున్నాడు. వెంటనే సొంత గ్రామానికి బయలుదేరాడు రావడంతోనే గ్రామ ప్రజల శ్రేయస్సుకోసం బిఆర్ఎస్ పార్టీలో చేరాడు. ఆస్ట్రేలియా నుండి వచ్చిన సునీల్ రెడ్డి బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి తన గ్రామం తో పాటు మండల ప్రజలకు తోడు నిలవాలని అనుకున్నాడు.ఆస్ట్రేలియా సంతోషంగా తన కుటుంబంతో ఉండి తన వ్యాపారాలతో బాగా సంపాదించాలనుకుంటూ ఉండాల్సిన సునీల్ రెడ్డి,తన గ్రామంలో, మండలంలోని ప్రజలకు సేవ చేయాలి ,అని వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అనునిత్యం ప్రజల మధ్య ప్రజా సంక్షేమం కోసం ప్రతినిత్యం కృషి చేయాలనుకున్నాడు. ఇక నా మిగతా జీవితం అంతా కూడా ప్రజాసేవకే అంకితం అని తన మనసులోపడగా ప్రజాసేవకే అంకితం చేయాలనుకున్నాడు తన జీవితం. ప్రస్తుతం ఆస్ట్రేలియా నుండి వచ్చిన సునీల్ రెడ్డి, ప్రజాసేవకై ప్రజల మధ్యలో ప్రజలకు చేదోడు వాదోడుగా నిలవాలని సునీల్ రెడ్డి పెద్దవంగర మండల భిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడిగా కొనసాగుతున్నాడు.



# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరికలు

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 16:**

తొర్రూర్ పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 వార్డు కాంగ్రెస్ యూత్ నాయకుడు చింతల రాజు వర్గీయులు 60 మంది కాంగ్రెస్, బిజెపి యువ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ గూటికి చేరారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకలు ఆకర్షితులై గులాబీ కండువా కప్పుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు.నూతనంగా బీఆర్ఎస్‌లో చేరిన వారికి గులాబీ కండువాలు కప్పిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సాధారణంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్ రైతు సమన్వయ సమితి సభ్యుడు రామ సహాయం కిషోర్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరు స్కీములతో అధికారంలోకి..



**తొర్రూర్, (నేటి ఫోకస్‌న్యూస్)-అక్టోబర్ 16:**

ఆరు గ్యారెంటీ స్కీములతో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్ నియోజకవర్గ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని వెలికట్ట, నాంచారి మదూరు గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, దయాకర్ రావుకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఒకే వ్యక్తికి మూడు పర్యాయాలు అవకాశం ఇస్తే అధికార దుర్వినియోగం జరుగుతుందని, మంత్రి ఎర్రబెల్లి ఆగడాలను ప్రశ్నిస్తే సామాన్యులపై కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి పనులు నేటికీ పాలకుర్తి నియోజకవర్గం లో కనిపిస్తున్నాయని, కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృద్ధి వేగంగా జరుగుతుందని హామీనిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ చెప్పిందని..ఆ మాట నిలబెట్టుకుందన్నారు. ఇప్పుడు తెలంగాణకు ఇచ్చే



గ్యారంటీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజు నుంచే అమలు చేస్తుందని తెలిపారు. తెలంగాణలో ఇచ్చిన హామీలన్నీ మంత్రివర్గం కొలువుదీరిన రోజు నుంచే అమల్లోకి తెస్తామన్నారు. నూతనోత్తేజంతో, స్పష్టమైన సందేశంతో వెళదామని,రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధమైందని, రైతుల కోసం వరంగల్, యువత కోసం హైదరాబాద్,వృద్ధుల కోసం ఖమ్మంలో డిక్లరేషన్లు చేసిందని గుర్తుచేసారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీ స్కీములతో పార్టీపై ప్రజల్లో అచంచల విశ్వాసం ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ పిఏసిఎస్ చైర్మన్ కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హామ్య నాయక్, మండల అధ్యక్షులు సుంచు సంతోష్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవి నాయక్, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఉష, మహిళా మండల అధ్యక్షురాలు ప్రశాంతి, మాలోతు సునీత రాజేందర్, నాయకులు భాస్కర్ రాజు పబ్బాల రాము, ధీకొండ సరిత, వడ్లకొండ వెంకట సాయిలు, కుమార్, సంజీవ పాల్గొన్నారు.



# వికలాంగుల క్రమశిక్షణ కమిటీ రాష్ట్ర చైర్మన్ రాజశేఖర్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ అక్టోబర్ 16:**



వికలాంగుల క్రమశిక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గా నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ను యమించినట్లు ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ తెలిపారు. హైదరాబాద్ బేగంపేటలోని టూరిజం హరిత ప్లాజా హెూటల్లో ఆదివారం ఉదయం వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కౌన్సిల్ బాడీ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షుడు ధైన్యంపల్లి మల్లికార్జున్ అధ్యక్షతన నిర్వహించారు. వికలాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ వారి సామాజికంగా, ఆర్థికంగా బలోపేతానికి కృషి చేస్తున్న కెసిఆర్ ప్రభుత్వానికి సంపూర్ణంగా బలపరుస్తూ రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త దస్తగిరి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్టేట్ కౌన్సిల్ బాడీ ఆమోదించింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు తుడుం రాజేందర్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం తొలి సీఎంగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే వికలాంగులకు పెన్షన్ రూ.500 నుండి రూ.1500 పెంచారన్నారు. ప్రస్తుతం ఈ పింఛన్ రూ.4016 కు పెంచారని భవిష్యత్తులో రూ.6016 పెంచుతామని ప్రకటించరాన్నరు. వికలాంగుల జీవితాలలో మార్పులు తెచ్చేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొడవత్ రవి వికలాంగుల కార్పొరేషన్ ద్వారా దేశంలోనే మొదటి సారిగా రూ. 9 కోట్లతో వికలాంగులకు మూడు చక్రాలు మోటార్ వాహనాలు, బ్యాటరీ సైకిలు, బ్యాటరీ తదితర ఉపకర పరికరాలు అందించి వికలాంగుల జీవితాలలో వెలుగులు నింపేందుకు కృషి చేస్తుందన్నారు. ఇలాంటి ఎన్నో ప్రభుత్వ పథకాలు వికలాంగుల దగ్గరికి చేరుతుందన్నారు .రాష్ట్ర ప్రభుత్వం బలోపేతం చేయడానికి వికలాంగుల మద్దతు పూర్తిస్థాయిలో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా వికలాంగులు నాయకులు వెంకటయ్య. గట్టు రఘునందన్ రెడ్డి. రామ్మోహన్, ఇంతియాజ్. బాలీశ్వరయ్య,. రామస్వామి. పద్మయ్య, అంజి, భాస్కర్, తదితరులు హర్షం వ్యక్తం చేసి పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళిని పాటిస్తూ జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లిషర్స్ జాగ్రత్తలు పాటించాలి

- జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 16:**



ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎన్నికల నియామావాలికి అనుగుణంగా జిల్లాలోని ప్రింటింగ్ మరియు పబ్లిషర్లు ప్రత్యేక జాగ్రత్తలు పాటించి ముద్రణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్ తో కలిసి జిల్లాలోని ప్రింట్ మరియు పబ్లికేషన్స్ యాజమాన్యంతో ఎన్నికల నియమావళి పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా ప్రింటింగ్ అండ్ పబ్లికేషన్స్ యాజమాన్య ప్రతినిధులు ప్రతీ ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికలకు సంబంధించిన కరపత్రాలు, ముద్రణలో ప్రింటింగ్ చేసే ముందు ఖచ్చితంగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ జిల్లా పౌరసంబంధాల అధికారి ద్వారా అనుమతి తీసుకోవాలని, ఎన్ని పత్రాలు, ఎవరికోసం చేస్తున్నారు అన్నది తెలుసుకుంటూ కరపత్రాల ముద్రణ చేపట్టాలని అన్నారు. ఎన్నికల నియామావాలికి విరుద్దంగా వ్యవహరిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని, ప్రింటింగ్ చేసే వారి పూర్తి చేసిన వారి పూర్తి వివరాలతో కూడిన సమాచారం అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఈ ప్రింటింగ్ యాజమాన్యం వారి యొక్క పలు సందేహాలకు సమాధానం చెప్పారు. ఎలక్షన్ కు సంబంధించిన ప్రచురణ అభ్యర్థి, రాజకీయ పార్టీ ఖర్చు క్రిందకు వస్తుంది కావున ఎన్ని ప్రతులు ప్రింట్ చేశారు.. ఎవరికి చేశారో వారి యొక్క వివరాలను ఉంచుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళిని పాటిస్తూ తగు జాగ్రత్తలు తీసుకుంటూ ప్రింటింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎం.సి.సి.నోడల్ అధికారిణి నర్మద, ఎన్నికల వ్యయ నిర్వాహకులు డి.సీ.ఓ ఖుర్షీద్ మహబూబాబాద్, మరిపెడ, తొర్రూర్ మండలాల ప్రింటింగ్ ప్రథనిధులు పాల్గొన్నారు.



# ముందస్తు అనుమతితో ఎన్నికల ప్రచారం నిర్వహించాలి

■ జిల్లా కలెక్టర్ కె.శశాంక

**మహబూబాబాద్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 16:**

జిల్లా కలెక్టర్ కె.శశాంక అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ తో కలిసి కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని రాజకీయ పార్టీల ప్రతినిధులు ఎన్నికల ప్రచారంలో భాగంగా తమ రాజకీయ పార్టీలు,అభ్యర్థులు ముందస్తు అనుమతి తోనే ప్రచురణలు, ప్రచార కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ బి.ఎల్.ఓ ల జాబితాను తయారు చేసుకోవాలని, పొలిటికల్ పరంగా జరిగే సమావేశాలకు సువిధ పోర్టల్ ద్వారా పర్మిషన్ తీసుకుంటున్నారో లేదో చూసుకోవాలని అన్నారు. వచ్చేవారం లోగా పోలింగ్ పర్సన్ కు సంబంధించి ర్యా%శీ%డమైజేషన్ ప్రక్రియ చేపడుతామని అన్నారు.ఎన్నికల కోడ్ నేపథ్యంలో 50 వేల కంటే ఎక్కువ నగదు ఉంటే జప్తు చేయుట జరుగుతుందని, అదేవిధంగా వస్తువుల రూపకంగా 10 వేల వరకు మాత్రమే అనుమతించడం జరుగుతుందని అన్నారు.అన్ని పోలింగ్ కేంద్రాలలో కావలసిన మౌలిక సదుపాయాల కోసం పనులు జరుగుతున్నాయని ఇంకా ఏవైన పోలింగ్ కు సంబంధించిన సమస్యలపై సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. జిల్లాలోని రెండు నియోజకవర్గాలకు సంబంధించి దివ్యా%శీ%గులకు, 80 సంవత్సరాలు పై బడిన వారికి పంపిణీ చేసే ఫార్మ్ 12.డి పైన ఆర్వో అధికారులు రాజకీయ ప్రతినిధులతో సమావేశ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీ విజిల్ యాప్ డౌన్ లోడ్ చేసుకోవాలని ఎన్నికల నియమావళిని పాటిస్తూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్పడకుండా ప్రశాత వాతావరణంలో ఎన్నికలు సజావుగా సాగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్, తొర్రూర్ ఆర్వో లు అలివేలు, నరసింహారావు, ఎన్నికల వ్యయ పరిశీలకులు ఖుర్షీద్, ఎలక్షన్ సూపరింటెండెంట్ పవన్, డి.టి.గణేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.





# పూల సంబురంలో మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మ

**తొర్రూర్, నేటి ఫోకస్ న్యూస్-అక్టోబర్ 16:**



తొమ్మిది రోజులు గౌరమ్మకు రకరకాల నైవేద్యాలు పెడుతూ బతుకమ్మ పండుగను జరుపుకునే ఆడబిడ్డలు మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మగా జరుపుకుంటారు. తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాన్ని చాటా చెప్పే ప్రకృతి పండుగ బతుకమ్మ పండుగ. తొమ్మిది రోజులు తొమ్మిది రకాల పేర్లతో జరుపుకునే ఈ బతుకమ్మ పండుగలో మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ. ఈరోజు మూడో రోజు కాబట్టి తెలంగాణ ఆడబిడ్డలంతా ముద్దపప్పు బుతకమ్మను జరుపుకుంటారు. తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో బతుకమ్మ ఆటలు ఆడిన మహిళలు, అటుకుల బతుకమ్మను ఘనంగా నిర్వహించుకున్నారు. అలాగే మూడో రోజు ముద్దపప్పు బతుకమ్మగా జరుపుకుంటారు. తొమ్మిది రోజులలో గౌరమ్మకు రకరకాల నైవేద్యాలు పెడుతూ బతుకమ్మ పండుగను జరుపుకునే ఆడబిడ్డలు ముద్దపప్పు బతుకమ్మ రోజున ప్రసాదంగా ముద్దపప్పు, పాలు, బెల్లంతో ప్రసాదం తయారు చేసి సమర్పిస్తారు. అందుకే మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ అనే పేరు వచ్చింది.బతుకమ్మను ఏ పేరుతో పిలుచుకుని పూజించినా..ఏ నైవేద్యాలు సమర్పించినా ఈ పండుగలో ప్రధాన పాత్ర పూలదే కావటం విశేషం. ప్రతిరోజు బతుకమ్మను పేర్చేందుకు తంగేడు పూలు, గునుగు పూలు, బంతి పూలు, మల్లె, చామంతి, గులాబీ,వంటి వివిధ రకరకాల పూలతో బతుకమ్మని పేర్చి తొమ్మిది రోజుల సంబరాన్ని మహిళలు ఘనంగా జరుపుకుంటారు. ఆడపడుచుల ఆటపాటలతో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను పూజిస్తూ బతుకమ్మను గంగమ్మలో నిమజ్జనం చేస్తారు.

## నవజాత శిశు సంరక్షణపై అవగాహనా కార్యక్రమం

**మహబూబాబాద్,నేటి ఫోకస్ న్యూస్ అక్టోబర్ 16:**

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కంబాలపల్లి, అర్బన్ హెల్త్ సెంటర్ మహబూబాబాద్, బలపాల, ఆశా కార్యకర్తలకు ఇంటివద్ద పిల్లల సంరక్షణ నవజాత శిశు సంరక్షణ గూర్చి ఐదు రోజులపాటు శిక్షణా తరగతులను, ఐయంఎ హాల్ పత్తిపాక రోడ్ లో, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అంబరీష్ శిక్షణా శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు అందరికి కూడా, శిశు సంరక్షణ చర్యలను గూర్చి, శిక్షణ ఇవ్వబడుతుందని, ముఖ్యంగా దీనిలో పుట్టిన పిల్లోడు నుంచి 15 నెలల వరకు చిన్నపిల్లల్లో వచ్చే వ్యాధులు, సంరక్షణ చర్యలు, ఇంటి వద్దనే ప్రసవం అయినా వారికి గృహ సందర్శన ఏడు సార్లు చేయాలని,1,3,7,14,21,28,42 రోజులలో గృహ సందర్శన చేయాలని, అదేవిధంగా హాస్పిటల్ లో ప్రసవం అయినవారికి ఆరు గృహ సందర్శనలు చేయాలని, 3,7,14,21,28,42 రోజుల్లో సందర్శించాలన్నారు.ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ క్రిష్ణార్జునరావు, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, శిక్షకులు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సక్కుబాయి, సరోజన పద్మ హెల్త్ సూపర్వైజర్లు, మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# ఆడపిల్ల ముద్దమ్మా.. బాల్య వివాహాలు వద్దమ్మా..

■ జిల్లా పరిషత్ సీఈఓ

**మహబూబాబాద్, నేటి ఫోకస్న్యూస్ -అక్టోబర్ 16:**

ఆడపిల్ల ముద్దమ్మా -బాల్య వివాహాలు వద్దమ్మా.. షేర్ సేవా సంస్థ మరియు కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో బాల్య వివాహాలు లేని భారత్ కోసం అవగాహనా కార్యక్రమమును జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా సంక్షేమాధికారి వరలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బాల్యవివాహాలు జరుగుతున్న ప్పుడు వాటిని ఆపడమే కాకుండా వారికీ శిక్ష పడేవిదంగా చేసినప్పుడే మరొకరు బాల్య వివాహాలు చేయరని తెలిపారు. జిల్లా పరిషత్ సీఈఓ రమాదేవి మాట్లాడుతూ.. 18 సంత్సరాలు నిండని అమ్మాయి, 21సంవత్సరాల నిండని అబ్బాయికి వివాహం చేయటం చట్టరీత్యానేరం అని దానిని ప్రోత్సహించినవారికి రెండు సంవత్సరాలు జైలు శిక్షా మరియు లక్ష రూపాయలు జరిమానా లేక రెండు అమలు చేయట జరుగుతుంది అని తెలిపారు. మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ గారు మాట్లాడుతూ ఆడపిల్లలను వివక్షతకు గురిచేయకుండా జెండర్ ఈక్వవాలిటీ పాటించాలని తెలిపారు.జిల్లా పంచాయతీ అధికారి హరికృష్ణ మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా గ్రామ స్థాయిలో సెక్రెటరీస్ ద్వారా పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని తెలిపారు. చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ నాగవని మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ యాక్ట్,2006 గురించి మరియు కౌమరదశలో ఉన్న అమ్మాయిల నెలవారీ ఋతుక్రమం గురించి తల్లితండ్రులు తెలుసుకొని జాగ్రత్త పడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డియంహెస్ఓ, లేబర్ అధికారి, షీ టీం యస్ఐ సునంద, షేర్ సేవా సంస్థ డైరెక్టర్ గోపాలరెడ్డి, సిడిపిఓ 'యస్ ,ఎసిడిపిఓ సూపర్వైజర్ సఖి సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, కాలేజీ విద్యార్థినిలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

